
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 47 | మంగళవారం 17 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# తిరుమల వెంకన్న ఆలయంలో ఆగమోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 17**

తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 19వ తేదీన ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఆగమోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే - మిగతా2లో



# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

## -- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**(అంకుశం, మంగళగిరి, మర్చి 17):**



వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు, ఉఖ్క శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివద్ధి మండలి, నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిర్దేశించిన 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం చేరుకోవడంలో ఏపీఈడీబీ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ పెద్ద లక్ష్యం విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్ గారి డైనమిక్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యుత్తమ చిరునామాగా మార్చే ప్రక్రియలో భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు అపారమైన అవకాశాలు ఉన్నాయి.. మనం ఇచ్చిన హామీ మేరకు రాబోయే ఐదేళ్లలో లక్ష్యాన్ని చేరుకోవడమే కాకుండా, ఆ తర్వాతి కాలంలో అంతకు మించిన విజయాలను నమోదు చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధన కోసం జిల్లాల కలెక్టర్లతో పాటు అన్ని శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. కింది స్థాయిలో వీ వీఉ గురించి అవగాహన కల్పించాలని... ఇందుకోసం కలెక్టర్లతో పాటు అన్ని శాఖల సహకారం తీసుకుని పటిష్టం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడులకు కావాల్సిన సంపూర్ణ సహకారం అందిస్తోందని.. ఇది గుర్తించే ప్రపంచ వ్యాప్తంగా ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతోమంది ఆసక్తి చూపిస్తున్నారని మంత్రి చెప్పారు. ఇది మనమందరం గర్వించాల్సిన విషయం అని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయంలో కష్టపడుతోన్న సంబంధిత శాఖాధికారులను కూడా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో టి. కష్ణబాబు, యువరాజ్, గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు రేపు మంగళగిరిలో పర్యటన

## -- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**(అంకుశం, అమరావతి, మార్చి 17):**

ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు బుధవారం మంగళగిరిలో పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా , పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మంగళవారం మంగళగిరిలో ఏర్పాట్లు పరిశీలించారు. 'దివ్యాంగ శక్తి' దివ్యాంగులకు ఉచిత బస్ సౌకర్యం ప్రారంభించి, వారితో కలసి మంగళగిరి నుండి ఉండవల్లి వరకు ప్రయాణించే అవకాశాలు, అందుకు తగిన ఏర్పాట్లు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ ఎం సామ్రాజ్యం, అదనపు ఎస్పీ జి.వి. రమణ మూర్తి, ఎం.టి.ఎం.సి మున్సిపల్ కమిషనర్ అలీం భాషా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు

## ఆర్టీజీఎస్ నుంచి గ్యాస్ సరఫరాపై సీఎం సమీక్ష

**(అంకుశం, అమరావతి, మార్చి 17):**




ఏపీలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. గ్యాస్ సరఫరాపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాల యంలో ఆర్టీజీఎస్‌లో సమీక్షించారు. సమావేశంలో పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవు. ఆస్పత్రులకు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలి. ప్రజలకు తక్షణంఅందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలి. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా, ప్రజలు ప్యానిక్ కాకుండా చర్యలు చేపట్టాలి. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్స్ లభ్యత పెరిగేలా చూడాలి. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలి. రాష్ట్రంలో మరింతగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ విస్తరించే అంశంపై దష్టి సారించాలి. ఏపీలోని కేజీ బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలి. సీఎన్జీ, పీఎన్జీల వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# బీజేపీ కార్యకర్తలపై వరుస దాడులు

**హైదరాబాద్**



రాష్ట్రంలో బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న వరుస దాడులను నిరసిస్తూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు నేడు డీజీపీ శివధర్ రెడ్డిని కలిశారు. పోలీస్ యంత్రాంగం అధికార పక్షానికి కొమ్ముకాస్తోందని ఆరోపిస్తూ ఆయన డీజీపీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పెరిగిన ఆదరణను చూసి ఓర్వలేకనే కక్షపూరితంగా దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. పోటీ చేయవద్దని హెచ్చరించినా ధైర్యంగా నిలబడిన బీజేపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులే కాకుండా, సాక్షాత్తూ పోలీసులే దాడులకు పాల్పడటం దారుణమని ధ్వజమెత్తారు.

# వైసీపీ హయాంలో ప్రాజెక్టుల గేట్లకు మరమ్మత్తులు కూడా చేయలేదు

## ఖరీఫ్ ప్రారంభానికి ముందే మేము ఓ అండ్ ఎం పనులు పూర్తి చేస్తాం

## మే 15 నాటికి నిర్వహణ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మల ఆదేశం

**(అంకుశం, అమరావతి, మార్చి 17):**



వచ్చే ఖరీఫ్ ప్రారంభానికి ముందే అంటే మే 15వ తేదీ నాటికి ఓ అండ్ ఎం పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు. మంగళవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఓ అండ్ ఎం పనుల పై ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెరీ ?స నిర్వహించారు. ఎన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి ఇరిగేషన్ పనులు చేసినా, నిర్వహణ సరిగా లేకపోతే, అంటే ఓ అండ్ ఎం పనులు ఏటా చేయకపోతే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు. వందల,వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు నిర్మిస్తే, వైసిపి ప్రభుత్వం మెయింటెరీ ?స కూడా లేకుండా గాలికొదిలేసిందని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వంలో కనీసం కాలువల్లో తట్ట మట్టి తీయకపోగా, షట్టర్లు,డోర్లు, గేట్లకు మరమ్మత్తులు చేయ లేదన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదని చెప్పారు. గత పాలకులు చేసిన తప్పిదాలే మన పాలిట శాపాలయ్యాయని అన్నారు. వీటన్నింటినీ సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతున్నామని ఆయన వివరించారు. ఎంత దారుణం అంటే గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో నిర్వహణ పనుల నిమిత్తం 200 కోట్లు కూడా ఖర్చు చేయకపోతే, కూటమి ప్రభుత్వం మొదటి రెండేళ్ళలోనే 878 కోట్లు మంజూరు చేసి ఖర్చు చేశామన్నారు. గత అనుభవాలను దష్టిలో పెట్టుకుని 2026 ఖరీఫ్ ప్రారంభానికి ముందే నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలన్నారు. అందుకుగాను ఓ అండ్ ఎం పనులు తక్షణమే చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అంతేకాక అత్యవసర పనులన్నీ అత్యంత నాణ్యతతో చేయాలని సూచించారు.

# డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడీ.. కేసీఆర్, కేటీఆర్ సిద్ధమా?

**హైదరాబాద్**



మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఈ అంశంపై శాసనమండలిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. డ్రగ్స్ వ్యవహారంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. టీపీసీసీ చీఫ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నేతలకు బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా డ్రగ్ టెస్టుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ప్రకటించారు. తొలి డ్రగ్స్ టెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి చేయించుకుంటారని మహేష్ గౌడ్ అన్నారు. 'తెలంగాణ ప్రజలకు ప్రజాప్రతినిధులు ఆదర్శంగా నిలవాలి. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయిపరం చేసిన ఘనులు బీఆర్ఎస్ నేతలు. - మిగతా3లో

# 291 మంది అభ్యర్థులతో టీఎంసీ జాబితా



బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం 291 మంది అభ్యర్థుల పేర్లతో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసీ) పార్టీ జాబితాను విడుదల చేసింది. మంగళవారం మీడియా సమావేశం వేదికగా ఈ జాబితాను టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ విడుదల చేశారు. మిగతా మూడు సీట్లను తమ మిత్రపక్షం భారతీయ గోర్ఖా ప్రజాతాంత్రిక్ మోర్చా (బీజీపీఎం)కు ఇచ్చామని ఆమె తెలిపారు. డార్జిలింగ్, కుర్సేఓంగ్, కాలిమ్ పోంగ్ స్థానాల్లో బీజీపీఎం పోటీ చేస్తుందని వెల్లడించారు. టీఎంసీ జాబితా ప్రకారం, భవానీపుర్ అసెంబ్లీ స్థానం నుంచి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. అక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా, రాష్ట్ర విపక్ష నేత సువేందు అధికారి బరిలోకి దిగారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ స్థానంలో దీదీని సువేందు ఓడించారు. దీంతో ఈసారి నందిగ్రామ్‌తో పాటు భవానీపుర్ సీటును ఆయనకే బీజేపీ పెద్దలు కేటాయించారు.

**"ఈసీ పావులు కదిపినా బీజేపీకి ఛాన్స్ లేకుండా పోయింది"**

బీజేపీ పాలనా వైఫల్యం వల్లే భారతదేశంలో ఎల్పీజీ వంటగ్యాస్ సంక్షోభం ఏర్పడిందని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటే, వంటగ్యాస్ సంక్షోభాన్ని సృష్టించొద్దని బీజేపీకి ఆమె సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జనంలోకి వెళ్లేందుకు బీజేపీ భయపడుతోందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బంగాల్‌లో చాలా తెలివిగా పావులు కదిపిందని, అయినా బీజేపీకి ఛాన్స్ లేకుండా పోయిందని మమత ఎద్దేవా చేశారు. గత ఎన్నికల కంటే ఈసారి బీజేపీ అసెంబ్లీ సీట్లు తగ్గిపోతాయన్నారు. ఇది బంగాల్ అస్తిత్వానికి సంబంధించిన ఎన్నిక అని, ఇందులో దిల్లీ లడ్డూ గెలవదని, బంగాలే గెలుస్తుందని దీదీ విశ్వాసం వెలిబుచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తనకు ఉండే అధికారాలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరిస్తోందని ఆమె తెలిపారు.

**"ఏదైనా జరిగితే, నిందలు నాపై మోపొద్దు"**

"నా సర్వ అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాక్కుంది. ఒకవేళ రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు వస్తే, ఎవరు బాధ్యత తీసుకోవాలి? ఒకవేళ శాంతిభద్రతల సమస్య తలెత్తితే, ఎవరు బాధ్యత తీసుకోవాలి? నా ప్రభుత్వంలోని అధికారులంతా బంగాలీలే, చివరకు వాళ్లను కూడా తొలగించారు. ఇక వినీత్ కుమార్, మురళీధర్ లాంటి బంగాలీయేతర అధికారులను సైతం లాక్కున్నారు. కేంద్ర భద్రతా బలగాలను రాష్ట్రంలో మోహరించారు. వాళ్ల బాధ్యతను ఎవరు తీసుకుంటారు? బయటి వాళ్లు బంగాల్‌లో ఉన్నారు. వాళ్ల దగ్గర డబ్బులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఒకవేళ ఏదైన జరిగితే, నిందలు నాపై మోపొద్దు" అని సీఎం మమత వ్యాఖ్యానించారు.

**"బీజేపీ పథకం ప్రకారమే, ఆయుధాలతో వచ్చింది""**

"ప్రధాని మోదీకి నేను చెప్పేది ఒక్కటే విషయం. 2026 ఎన్నికల్లో టీఎంసీ గెలవబోతోంది. గత ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను టీఎంసీ సాధించబోతోంది. ప్రజలారా బీజేపీని బహిష్కరించండి. ఆ పార్టీకి ఓట్లు వేయొద్దు. ఈ ఎన్నికల్లో టీఎంసీకి 226కుపైగా అసెంబ్లీ సీట్లు వస్తాయి. నగదు ప్రోత్సాహకాల కంటే ప్రాంతీయ ఐక్యతకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ప్రజలు డబ్బుకు ఓటు వేయకూడదు. బంగాల్ అస్తిత్వానికి ఓటు వేయాలి. ఈ ఎన్నికల్లో బంగాల్ ప్రజలే గెలుస్తారు. బీజేపీ పక్కా పథకం ప్రకారమే, ఇక్కడికి ఆయుధాలతో వచ్చింది" అని సీఎం మమత ఆరోపించారు.

**కీలక టీఎంసీ అభ్యర్థులు**

బంగాల్ రాష్ట్ర మంత్రులు చంద్రిమా భట్టాచార్యకు దుమ్ దుమ్ ఉత్తర్, ఫర్హాద్ హాకిమ్‌కు కోల్‌కతా పోర్ట్ అసెంబ్లీ స్థానాలను టీఎంసీ కేటాయించింది.

ఎమ్మెల్యే మదన్ మిత్రాకు కమర్హాతీ, కునాల్ ఘోష్‌కు బెలెఘాటా, డాక్టర్ శశి పాంజాకు శ్యామ్‌పుకుర్ సీట్లను టీఎంసీ ఇచ్చింది.

రాష్ట్ర మాజీ విద్యామంత్రి పార్థ్ ఛటర్జీ బెహాలా పశ్చిమ్ సీటును ఆశించారు. కానీ ఆయన స్థానంలో రత్న ఛటర్జీకి ఆ సీటును కేటాయించారు.

# పనిచేసే సామర్థ్యం ఉన్నా దేశంలో 40% పట్టభద్రులకు ఉద్యోగాలు లేవు

దేశంలో నిరుద్యోగంపై కీలక నివేదిక వెలువడింది. భారత్‌లో 20–29 ఏళ్ల మధ్య వయసున్న 63 మిలియన్ల మంది పట్టభద్రుల్లో 11 మిలియన్ల మంది నిరుద్యోగులుగా ఉన్నట్లు తేలింది. ఈ పట్టభద్రుల్లో ఏడు శాతం మందే గ్రాడ్యుయేషన్ పూర్తైన ఏడాదిలోపు స్థిరమైన జీతంతో కూడిన ఉద్యోగాలు పొందుతున్నట్లు వెల్లడైంది. ఈ మేరకు అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' పేరిట తాజాగా నివేదిక విడుదల చేసింది.

**'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' నివేదిక ప్రకారం**

పట్టభద్రుల్లో నిరుద్యోగం అధికంగానే ఉంది. 15–25 ఏళ్ల మధ్య వయసు వారిలో దాదాపు 40 శాతం, 25– 29 ఏళ్ల మధ్య వయసు వారిలో 20 శాతంగా నిరుద్యోగం ఉంది. తమ గ్రాడ్యుయేషన్ పూర్తైన ఏడాదిలోపు అతి కొద్ది మంది మాత్రమే స్థిరమైన జీతంతో కూడిన ఉద్యోగాలు పొందుతున్నారు. ఇటీవలి సంవత్సరాలలో పట్టభద్రుల జనాభా పెరగడం వల్ల నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమైంది.

**'పట్టభద్రుల సంఖ్య పెరిగింది'**

"గత కొన్ని దశాబ్దాలుగా దేశంలో యువ జనాభా సంఖ్య గణనీయంగా పెరిగింది. అలాగే ఉన్నత విద్యనభ్యసించేవారి సంఖ్య కూడా పెరిగింది. దీంతో యువ పట్టభద్రుల సంఖ్యలో కూడా పెరుగుదల కనిపించింది. 2023 నాటికి 20– 29 ఏళ్ల మధ్య వయసు ఉన్న 63 మిలియన్ల పట్టభద్రుల్లో 11 మిలియన్ల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్యా అంతరాలను పూడ్చడంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. ఉన్నత విద్యలో మొత్తం నమోదు నిష్పత్తులు దేశ అభివృద్ధి స్థాయికి అనుగుణంగా ఉన్నాయి. లింగ, కుల ప్రాతిపదికన విద్యను పొందడంలో ఉన్న సామాజిక, ఆర్థిక అడ్డంకులు తగ్గాయి. దాని ఫలితంగా భారత్‌లో కార్మిక మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న శ్రామిక శక్తి



మరింత సమర్థవంతంగా ఉంది" అని స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదికలో పేర్కొంది.

యువ పట్టభద్రుల్లో నిరుద్యోగం రేటు అధికంగా ఉందని నివేదికలో తేలింది. ఉన్నత విద్య చదివే యువకులు సంఖ్య 2017లో 38 శాతం ఉండగా, అది 2024 చివరి నాటికి 34 శాతానికి పడిపోయిందని వెల్లడించింది. వీరిలో అధిక శాతం మంది తమ కుటుంబ పోషణ కోసం చదువును మానేస్తున్నారని స్పష్టం చేసింది. "చాలా మంది యువకులు చదువు మానేయడానికి చెప్పే అత్యంత సాధారణ కారణం కుటుంబాన్ని పోషించడం కోసమే. 2017లో ఈ కారణాన్ని పేర్కొన్న వారి వాటా 58 శాతంగా ఉంది. 2023 నాటికి ఇది 72 శాతానికి పెరిగింది" అని నివేదికలో వెల్లడైంది. 2004–2025 నుంచి 2023 వరకు ఏటా సుమారు 50 లక్షల మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తున్నారని నివేదిక పేర్కొంది. వారిలో కేవలం 28 లక్షల మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారని వెల్లడించింది. వీరిలో ఇంకా చాలా తక్కువ మంది మాత్రమే మంచి జీత భత్యాలు పొందే ఉద్యోగాలను సంపాదిస్తున్నారని స్పష్టం చేసింది. ఇది పట్టభద్రులలో పెరుగుతున్న నిరుద్యోగానికి, ఆదాయ వృద్ధి మందగించడానికి దోహదపడిందని తెలిపింది. "ఉద్యోగం పొందే సమయంలో నాన్ గ్రాడ్యుయేట్స్‌తో పోలిస్తే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారి జీతాలు ఎక్కువగా ఉంటాయి. నాన్ గ్రాడ్యుయేట్స్‌తో పోలిస్తే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారి శాలరీ రెట్టింపు ఉండొచ్చు. ఉద్యోగ అనుభవం పెరుగుతున్న కొద్దీ ఈ శాలరీ వ్యత్యాసం మరింత పెరుగుతుంది. అయితే, యువ పట్టభద్రులు ఉద్యోగ ప్రారంభంలో తక్కువ జీతాన్ని పొందుతున్నారు" అని 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' నివేదిక పేర్కొంది.

# పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి

అఫ్ఘనిస్థాన్‌లోని ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. సైనిక స్థావరంగా ఏమాత్రం సమర్థించుకోలేని ఆస్పత్రిపై దాడి చేసి, పెద్ద సంఖ్యలో పౌరుల ప్రాణాలను బలిగొనడం అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య అని మండిపడింది. ఈ మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా చెప్పుకునేందుకు పాకిస్థాన్ యత్నిస్తోందని భారత విదేశాంగ శాఖ విమర్శించింది. ఈ హేయమైన చర్య ప్రాంతీయ శాంతిభద్రతలకు ప్రత్యక్ష ముప్పని పేర్కొంది.

అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సరిహద్దు వెలుపల హింసకు పాల్పడటం పాక్ బరితెగింపు ధోరణికి అద్దంపట్టిందని ధ్వజమెత్తింది. ఆస్పత్రిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతం, ఏ చట్టం, ఏ నైతికత సమర్థించలేదని స్పష్టం చేసింది. పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని, అఫ్గాన్ పౌరులపై ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత్ పిలుపునిచ్చింది. ఈ విషాద సమయంలో అఫ్గాన్లకు అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు శాంతి, ఆత్మపరిశీలన, కరుణతో గడిపే పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడి జరగడం దారుణం. ఒక ఆసుపత్రిని అందులోని రోగులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతమూ, ఏ చట్టమూ, ఏ నైతికతా సమర్థించలేవు. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని జవాబుదారీగా చేయాలి. ఆఫ్ఘనిస్థాన్‌లో పౌరులపై పాకిస్థాన్ చేస్తున్న విచక్షణారహిత దాడులను వెంటనే ఆపేలా అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి. మృతుల కుటుంబాలకు భారత్? తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తుంది. ఈ విషాద సమయంలో



ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు భారత్? సంఘీభావంగా నిలుస్తుంది. ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు మా పూర్తి మద్దతును ఇస్తున్నాం."

**ఐక్యరాజ్య సమితి వేదికపై పాక్‌కు భారత్ కౌంటర్?**

పవిత్ర రంజాన్ మాసంలో అఫ్ఘానిస్థాన్‌లోని ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులను ఐక్యరాజ్య సమితి వేదికపై భారత్? తీవ్రంగా ఖండించింది. అలాగే అఫ్గాన్ జాతీయులను తరలించడంపైనా భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని పాక్ తీరును ఎండగట్టారు. ఐక్యరాజ్యసమితి నిర్వహించిన ఇస్లామోఫోబియాను ఎదుర్కొనే అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యలు చేశారు.

"భారత్ పొరుగు దేశం వారి ప్రాంతంలో ఇస్లామోఫోబియాపై కల్పిత కథలను అల్లడంలో ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. ఈ దేశంలో అహ్మదీయులపై జరుగుతున్న క్రూరమైన అణచివేతను, నిస్సహాయులైన ఆఫ్గాన్‌లను పెద్ద ఎత్తున వెనక్కి పంపడాన్ని, పవిత్ర రంజాన్ మాసంలో వైమానిక దాడుల చేయడాన్ని ఏమని పిలుస్తారో అని ఆశ్చర్యం కలుగుతోంది. ప్రభుత్వ, ప్రభుత్వేతర శక్తులు మత గుర్తింపును ఒక ఆయుధంగా మార్చడం, ఇంకా దానిని తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, దాని వల్ల కలిగే ప్రమాదాలను ఐక్యరాజ్యసమితి గమనించడం చాలా ముఖ్యం" అని ఐక్యరాజ్యసమితిలో శాశ్వత ప్రతినిధి హరీశ్? పర్వతనేని అన్నారు.

అంతకుముందు అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో సుమారు 400 మంది మృతిచెందగా 250 మందికి పైగా గాయాలైనట్లు అఫ్గాన్ ప్రభుత్వం వెల్లడించింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ దాడిలో ఆసుపత్రి భవనం పెద్ద భాగం పూర్తిగా ధ్వంసమైందని అక్కడి అధికారవర్గాలు తెలిపాయి. భవన శిథిలాల్లో పలువురు చిక్కుకుని ఉన్నారని అధికారులు వెల్లడించారు. సుమారు 2వేల పడకలు గల ఈ ఆసుపత్రిలో మాదకద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్నారు. దాడి సమయంలో అక్కడ వందల సంఖ్యలో రోగులు ఉండటం వల్లే ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని అధికారులు తెలిపారు. అయితే, పాకిస్థాన్ మాత్రం అఫ్గాన్ పౌరులపై తాము ఎలాంటి దాడులు చేయలేదని పేర్కొంది. ఆస్పత్రులను తాము లక్ష్యంగా చేసుకోలేదంటూ ఆరోపణలను ఖండించింది. కాబూల్‌తో పాటు తూర్పు ఆఫ్ఘనిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఆయుధ నిల్వ కేంద్రాలపైనే లక్ష్యంగా దాడులు జరిపామని పాకిస్థాన్ సైన్యం పేర్కొంది.

## తిరుమల వెంకన్న ఆలయంలో ఆగమోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి నిర్వహించారని చెప్పారు. కాగా ఈ ఆగమ ప్రక్రియలో, నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర "పరిమళ" జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, జేఈవో (విద్యడవైద్యం) డాక్టర్ శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## 'ఇంధన కొరతపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు'

పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం ముగింపునకు చర్చలు, దౌత్య మార్గాల అవశ్యకతను భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రస్తావించారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. యూరోపియన్ యూనియన్? నేతల ఆహ్వానం మేరకు బ్రస్సెల్‌లో పర్యటించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. "మా విదేశాంగ మంత్రి జై శంకర్ బ్రస్సెల్స్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలోనే ఈయూ విదేశాంగ వ్యవహారాల కౌన్సిల్ సమావేశంలో పాల్గొనాల్సిందిగా ఈయూ ఉన్నత ప్రతినిధి, ఉపాధ్యక్షురాలు కాజా కల్లాస్ ఆయనను ఆహ్వానించారు. ఈ సమావేశంలో భారత్–ఈయూ సంబంధాలపై చర్చించడంతో పాటు ప్రపంచ సవాళ్లపై ముఖ్యంగా పశ్చిమాసియాలోని పరిస్థితిపై, ఇంధన భద్రతపై దాని ప్రభావాలతో సహా చర్చించారు. ఇందులో జైశంకర్?తో పాటు యూరోపియన్ యూనియన్‌లోని ఇతర మంత్రులు, ఈయూలోని వివిధ దేశాల విదేశాంగ మంత్రులు హాజరయ్యారు. ఈ క్రమంలోనే సంక్షోభాన్ని త్వరగా ముగింపు పలకడానికి చర్చలు, దౌత్య మార్గాలను అనుసరించాల్సిన అవసరాన్ని మంత్రులు చర్చించారు." అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. అటు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రస్సెల్స్‌లో పర్యటించారు. బ్రస్సెల్స్‌లో పర్యటనను విజయవంతంగా ముగించానంటూ ఎక్స్? వేదికగా పోస్ట్ చేశారు. "యూరోపియన్ యూనియన్ విదేశీ వ్యవహారాల మండలి సమావేశం, ఈయూ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఈయూ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌లతో భేటీ, ఈయూ ఉపాధ్యక్షురాలు కాజా కల్లాస్‌తో చర్చలు జరిగాయి. ఈయూ ప్రతినిధులను కూడా కలుసుకుని పలువురితో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు జరిపాము." అని పోస్ట్ చేశారు. ఈ క్రమంలోనే ఈయూ– భారత్? స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద సహా పది కీలక అంశాలపై చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. దేశంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎక్కడా కొరత లేదని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌లో ఇంధన కొరత ఏర్పడవచ్చనే వార్తల నేపథ్యంలో ఈ మేరకు స్పష్టతనిచ్చారు. ఇంధన కొరతపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి అధికంగా కొనుగోలు చేయడం వంటివి చేయవద్దని ఆమె కోరారు. సహజ వాయువు సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని సుజాత శర్మ తెలిపారు. వాణిజ్యపరమైన న్గా+ సిలిండర్లను వాడుతున్న వినియోగదారులు ్గాచీ+ కనెక్షన్‌లకు మారడం శ్రేయస్కరమని, దీనివల్ల నిరంతరాయంగా గ్యాస్ సరఫరా పొందవచ్చని సూచించారు. గృహ వినియోగదారులకు న్గా+ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, గత కొద్ది రోజులుగా దేశీయ గ్యాస్ ఉత్పత్తిని కూడా పెంచామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు 15వేల సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. "గ్యాస్ సిలిండర్లకు సంబంధించి గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా సుమారు 12,000 దాడులు జరిగాయి. దాదాపు 15,000 సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిన్న దిల్లీలో సుమారు 600 సిలిండర్లను సీజ్ చేశారు. గత కొన్ని రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లో దాదాపు 450 తనిఖీలు జరిగాయి. ఇందులో 10 మందిని అరెస్టు చేశారు. జమ్మూకశ్మీర్‌లో 564 దాడులు నిర్వహించి, పలువురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో పాటు అరెస్టు చేశారు. కేరళలో సుమారు 1,000 దాడులు నిర్వహించి, గృహ, వాణిజ్య అవసరాలకు వాడుతున్న అక్రమ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు." అని పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు.

## 'ఆ నిబంధన సరికాదు'

చిన్నారులను దత్తత తీసుకునే మహిళలకు సంబంధించి ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే తక్కువ ఉంటేనే ప్రసూతి సెలవులకు అర్హత అనే నిబంధన సరికాదని, దీనికి అనుమతించే సోషల్ సెక్యూరిటీ కోడ్ 2020లోని సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. చిన్నారి వయసుతో సంబంధం లేకుండా దత్తత తీసుకున్న సమయం నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులు తీసుకునేందుకు అర్హత ఉంటుందని తెలిపింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్న బిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదని, ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. నండూరి హంసనందిని అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్?పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలోనే సామాజిక భద్రత చర్యగా పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు సూచించింది.

అయితే, 1961 నాటి మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు (మూడు నెలలు) వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఇంకా ఈ చట్టం ప్రకారం అర్హులైన మహిళలకు 26 వారాలు వేతనంతో కూడిన సెలవుకు హక్కు కల్పిస్తుంది. ఇది ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలోని అన్ని కార్యాలయాలకు వర్తిస్తుంది. పితృత్వ సెలవుపై ప్రైవేట్ రంగానికి సంబంధించి ఎలాంటి చట్టం లేకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల వేతనంతో కూడిన పితృత్వ సెలవుకు అర్హత ఉంది. ఒకవేళ ప్రైవేట్ రంగ ఉద్యోగులు ఈ ప్రయోజనాన్ని పొందడానికి సరైన నిబంధనలు లేవు.

**రుతుక్రమ సెలవులపైనా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

అంతకుముందు రుతుక్రమ సెలవులపైనా సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థినులు, మహిళా ఉద్యోగులకు రుతుక్రమ సెలవులు తప్పనిసరి చేస్తూ జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కరించింది. చట్టబద్ధంగా దీన్ని తప్పనిసరి చేస్తే మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని, ఈ చర్య మహిళల పట్ల లింగ వివక్షకు దారితీసే ప్రమాదం ఉందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. శైలేంద్ర మణి త్రిపాఠీ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. రుతుక్రమం అనేది మహిళలకు జరుగుతున్న చెడుగా, భయాన్ని సృష్టించేలా, వారిని తక్కువ చేసి చూపేలా ఈ తరహా పిటిషన్లు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేరళలోని పాఠశాలలతో పాటు పలు ప్రైవేట్ కంపెనీలు ఇప్పటికే స్వచ్ఛందంగా మహిళలకు రుతుక్రమ సెలవులు ఇస్తున్న విషయాన్ని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ, సంస్థలు స్వచ్ఛందంగా ఈ సెలవులు ఇస్తే అది అద్భుతమైన విషయమని అన్నారు. కానీ, చట్టప్రకారం దీన్ని తప్పనిసరి చేసిన మరుక్షణం మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, న్యాయవ్యవస్థల్లోనూ వారిని తీసుకోరని, దాంతో వారి కెరీర్ ముగుస్తుందని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళల వృత్తిపరమైన ఎదుగుదలపై ఇలాంటి నిబంధనలు ప్రతికూల ప్రభావం చూపుతాయని సుప్రీంకోర్టు పేర్కొంది.

## రైల్వే శాఖపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్

రైల్వే ఉద్యోగుల ప్రమోషన్ పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేయడంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రైల్వే శాఖపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పరీక్షలను కన్నడ భాషలో రాసేందుకు అవకాశం కల్పించకపోవడంతో కన్నడ సంఘాలు నిరసన చేపట్టాయి. దీంతో రైల్వే శాఖ హఠాత్తుగా పరీక్షలను రద్దు చేసింది. ఈ చర్యను

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు







- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక
- కనగానపల్లి మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే సునీత ఆకస్మిక తనిఖీలు
- మండల అధికారులతో సమావేశం... పలు అంశాలపై సమీక్ష

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 17:** రాప్తాడు నియోజకవర్గంలో ఏ స్కూల్లో కూడాపిల్లలకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. మంగళవారం ఆమె కనగానపల్లి మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే సునీత రాకతో అక్కడి సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముందుగా పాఠశాల గేట్ వద్ద నుంచి అన్ని అంశాలు పరిశీలిస్తూ లోపలికి వెళ్లారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల విద్యాబోధన, తరగతి గదుల్లో వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనం వండే వంటగదిని పరిశీలించారు. ఆ పూట వండిన భోజనాన్ని రుచి చూశారు. అక్కడి పరిస్థితుల్లో కొంత మార్పు రావాలని సూచించారు. ఆ తర్వాత స్వయంగా తానే పిల్లలకు భోజనం వడ్డించారు. పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు. అలాగే అక్కడ పైప్ లైన్ లీకేజీ ఉండటంతో సాయంత్రం లోపు పరిష్కరించాలని ఆదేశించారు. గంటల వ్యవధిలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. టాయిలెట్స్ నిర్వహణ పనులు, కాంపౌండ్ వాల్, కిచెన్, డైనింగ్ హాల్ తో పాటు ప్రధాన రహదారి నుంచి పాఠశాల వరకు 750మీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి వీటికి నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లలకు అందించే ఆహారం నాణ్యతగా ఉండాలన్నారు. మెను ప్రకారం క్రమం తప్పకుండా భోజనం అందాలన్నారు. అలాగే పాఠశాల నిర్వహణ, విద్యాబోధనలో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని సూచించారు..

**మండలాధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం**

కనగానపల్లి మండలానికి చెందిన అధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యల గురించి చర్చించారు. ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆరా తీశారు. వేసవి కాలం నేపథ్యంలో తాగునీరు, షామియానాలు వంటివి కచ్చితంగా ఉండాలన్నారు. ఇళ్ల పట్టాల గురించి రెవెన్యూ అధికారులతో చర్చించారు. గ్రామాలు పంచాయతీలు వారిగా గ్రామాలలో ఎవరికైతే ఇళ్ల స్థలాల అవసరం ఉందో వారిని గుర్తించాలన్నారు. గ్రామాలకు నీటి సరఫరా చేసే ఆర్.డబ్ల్యూ.ఎస్ స్కీములకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని ఆశాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్ల వలన అన్నదాత సుఖీభవ పథకం కొందరికి అందలేదన్నారు. అలాంటి వారి సమస్యలు పరిష్కరించి.. అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఎంపీడీఓతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య రాకుండా చూసుకోవాలని.. లోపాలు ఎక్కడున్నా ముందే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య పనులు కూడా చేపట్టాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

# ధర్మవరంలో చేనేత క్లస్టర్ సమావేశం విజయవంతం !





**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 17:** ధర్మవరంలో ఏర్పాటు కాబోతున్న చేనేత క్లస్టర్ తో పెనుమార్పులు చూడబోతున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం-బత్తలపల్లి రహదారిలో ఉన్న సీ.ఎన్.బి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, జనసేన నేత మధుసూదన్ రెడ్డి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ కమిషనర్ రేఖారాణి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, వందలాది మంత్రి చేనేత కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏ రంగంలో అయినా కొత్తదనం, టెక్నాలజీని అందిపుచ్చుకోకపోతే వెనుకబడుతారన్నారు. చేనేత రంగంలో కూడా టెక్నాలజీ బాగా వచ్చిందని.. అయితే అందరికీ చేరలేదన్నారు. మంత్రి సత్యకుమార్ చొరవతో ధర్మవరంకి చేనేత క్లస్టర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ చేనేత క్లస్టర్ అన్నది మగ్గం నేసే వారికి మాత్రమే కాదని.. పట్టుపురుగుల నుంచి పోగులు తీసే దగ్గర నుంచి చీరను విక్రయించే వరకు అందరికీ ఉపయోగపడుతుందన్నారు కొత్తగా కంప్యూటర్ రంగంపై అవగాహన ఉన్న వారికి కూడా ఇక్కడ ఉపాధి దొరుకుతుందన్నారు. అందుకే ఇక్కడ ప్రతి ఒక్కరూ శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మవరం అంటే గతంలో హోల్ సేల్ వ్యాపారం మాత్రమే అని అనే వారని.. కానీ ఇప్పుడు రిటైల్ గా కూడా వ్యాపారం పుంజుకుందన్నారు. జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా శుభకార్యాల కోసం చీరలు కొనేందుకు వస్తున్నారన్నారు. ఇది మంచి పరిణామం అన్నారు. ఈ చేనేత క్లస్టర్ వలన ఇది ఇంకా పుంజుకుంటుందన్నారు. దీని వలన ధర్మవరం పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి రోజు ఇక్కడికి వందల మంది రావడం వలన చీరలు ఎలా తయారు చేస్తారన్నది తెలుసుకోవాలనే కుతూహలం కూడా ఉంటుందన్నారు. ఈ రకంగా పర్యాటకంగా కూడా ధర్మవరం అభివృద్ధి చెందుతుందన్నారు. మరోవైపు ఇదే వేదికగా చేనేతలతో కలిసి శ్రీరామ్ మంత్రి సవితకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ధర్మవరంలో చేనేతలు ముడి సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వాలు చేనేతల కోసం ముడి పట్టు రాయితీని, అలాగే ఏడాదికి 24వేల రూపాయలు సంక్షేమాన్ని అమలు చేశారన్నారు. అందుకే ఇప్పుడు కూడా ప్రభుత్వం కూడా 25 వేల రూపాయల నేతన్న భరోసా కార్యక్రమాన్ని త్వరగా అమలు చేయాలని కోరారు. అలాగే వర్షాకాల మందు లోతట్టు ప్రాంతాలలో మగ్గం గుంతల్లో నీరు ఊరి వర్షాకాలం 3 నెలలు పాటు చేనేతలు ఉపాధిని కోల్పోతున్నారన్నారు. గత 2014 - 2019 నందు తెలుగుదేశం ప్రభుత్వం తలపెట్టిన వర్షాకాల భృతిని ఇప్పుడు అమలు చేయాలన్నారు. అలాగే గత 6సంవత్సరాలలో అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న 27 మంది చేనేత కార్మికులకు సంబంధించిన కుటుంబాలను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని.. అలాగే కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్లస్టర్ లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అత్యధికంగా చేనేతలు ఉన్న ప్రాంతం ధర్మవరం కావున చీఎణజ సంబంధించిన కార్పొరేషన్ ను ఇక్కడ కొనసాగించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. కచ్చితంగా వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అమలు చేసే విధంగా చూస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు..

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 15:** గుంటూరుకు చెందిన శ్రీ వేంకటేశ్వర పౌల్ట్రీస్ సంస్థ అధినేత శ్రీ వేంకటేశ్వర రావు మంగళవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

## చేనేత క్లస్టర్ సమావేశం స్వాగతోపన్యాసశీలో రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 17:**ధర్మవరం లో మంగళవారం జరిగిన చేనేత క్లస్టర్ ప్రత్యేక సమావేశం లో రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ స్వాగతోపన్యాసశీ చేస్తూ ప్రపంచ స్థాయిలో పేరెన్నిక గాంచిన ధర్మవరం పట్టు చేనేత వస్త్ర పరిశ్రమ ను ఉన్నంతంగా తీర్చి దిద్దాలని అందుకు ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మంత్రులు సత్య కుమార్, సవితమ్మ లకు ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడమే లక్ష్యం

- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర సహాయ మంత్రి భగీరథ్ చౌదరి సమాధానం



**అంకుశం న్యూస్ ఢిల్లీ మార్చి 17 :** దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసమే కేంద్ర ప్రభుత్వం 2025 అక్టోబర్ 1వ తేదిన పప్పు దినుసులలో ఆత్మనిర్భర్త మిషన్ అనే కేంద్ర ప్రాయోజిత పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు మంత్రి వివరించారు. పప్పు దినుసులలో ఆత్మనిర్భర్త మిషన్ కింద పప్పుధాన్యాల సేకరణ కోసం వార్షిక లక్ష్యాలు, పప్పు ధాన్యాల సేకరణ , ఆంధ్రప్రదేశ్ కోసం జిల్లాలలో సేకరించిన పప్పుల మొత్తానికి సంబంధించిన వివరాలు కోరుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మంగళవారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. కేంద్ర క్యాబినెట్ 2025-26 నుంచి 2030-31 మధ్య ఆరు సంవత్సరాల కాలంలో రూ.11,440 కోట్లతో దేశీయంగా ఉత్పత్తిని పెంచడం, పప్పుధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటుగా రైతులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడానికి, రాష్ట్రాలు చేసిన అభ్యర్థనల ఆధారంగా ధర మద్దతు పథకం (ప్రైస్ సపోర్టు స్కీం) నిబంధనల ప్రకారం, నేషనల్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎనఏఎఫఏడి), నేషనల్ కోఆపరేటివ్ కన్జ్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీసీఎఫ్) ద్వారా నమోదిత , ఇష్టపడే రైతులందరి నుండి పప్పు దినుసుల సేకరణకు ఆత్మనిర్భర్త మిషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి భగీరథ్ చౌదరి తెలిపారు. 2025-26లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 101172 మెట్రిక్ టన్నుల మేర పప్పు ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. అదే విధంగా గుజరాత్‌లో 88319 మెట్రిక్ టన్నులు, కర్నాటకలో 60508 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రలో 118826 మెట్రిక్ టన్నులు, రాజస్థాన్‌లో అత్యధికంగా 163311 మెట్రిక్ టన్నులు , తెలంగాణాలో 2549 మెట్రిక్ టన్నులు, ఉత్తర ప్రదేశ్‌లో 68105 మెట్రిక్ టన్నుల మేర పప్పుధాన్యాల ఉత్పత్తి జరిగిందని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్‌లో అత్యధికంగా 21575 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరగ్గా తరువాత స్థానంలో కర్నూల్ జిల్లా 19449 మెట్రిక్ టన్నులతో రెండో స్థానంలోనూ, 13837 మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తితో ప్రకాశం జిల్లా మూడో స్థానంలోనూ ఉన్నాయని, మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 1,01,172 మెట్రిక్ టన్నుల మేర పప్పుదినుసుల ఉత్పత్తి జరిగినట్లు వివరించారు.

## పేద విద్యార్థులకు ఉచిత ఎంసెట్ కోచింగ్.. ప్రిన్సిపాల్ ఎమ్.ముసలి రెడ్డి.



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 17:** మార్చి 23వ తేదీ నుంచి అనంతపురంలోని బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ పీవీకే ఇంజనీరింగ్ కాలేజీలో పేద విద్యార్థులకు ఫ్రీ ఎంసెట్ కోచింగ్ 45 రోజులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎమ్.ముసలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఫైనల్ ఎగ్జామ్ పూర్తి అయిన విద్యార్థులకు ఈ ఉచిత కోచింగ్ ఉంటుందని తెలిపారు. కావున ధర్మవరం పట్టణంలో ఉన్నటువంటి పేద విద్యార్థులు ఈ కోచింగ్ కు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## వంద శాతం ఇంటి పన్నుల వసూలుకు చర్యలు: డీపీఓ నాగరాజు నాయుడు



**రాప్తాడు, అంకుశం న్యూస్ మార్చి 17:** మండల కేంద్రం రాప్తాడు పంచాయతీ పరిధిలో ఇంటి పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) నాగరాజు నాయుడు అధికారులను ఆదేశించారు. రాప్తాడు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీ అభివృద్ధికి పన్నులే ప్రధాన వనరులని, బకాయిలు లేకుండా వసూలు చేయడంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది సమన్వయంతో పనిచేసి వంద శాతం వసూళ్లు సాధించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు డిప్యూటీ ఎంపీడీవో అశోక్ బాబు, పంచాయతీ అభివృద్ధి అధికారులు (పీడీఓలు), సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పామూరు పట్టణంలో వెలసి ఉన్న అయ్యప్ప స్వామి బంగారు తొడుగుకీ భూరి విరాళం ఇచ్చిన వడ్లమూడి



**కనిగిరి మార్చి 17 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కి బంగారు తొడుగుకి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి సౌజన్యంతో వడ్లమూడి నాగేంద్రరావు అయ్యప్ప స్వామి వారి బంగారు తొడుగుకి 1,51,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పామూరు పట్టణంలో వెలసి ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా లు వడ్లమూడి నాగేంద్ర ను దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం ప్రాజెక్టు మాజీ చైర్మన్ సుంకర సత్యం, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ ఫిషర్మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, కాకర్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## 27మందికి రూ.36లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేసిన పరిటాల శ్రీరామ్

- 21 నెలల్లోనే 360మందికి రూ.2.55కోట్ల సాయం





**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 17:** గతంలో ఎప్పుడూ లేని విధంగా పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోందని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజవర్గంలోని మొత్తం 27మందికి గాను రూ.36లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా కొంత మందికి మాత్రమే సాయం అందేదన్నారు. కానీ ఇప్పుడు పేదల ఆరోగ్యానికి ఖర్చు చేసి ఇబ్బందులు పడ్డారని చెప్పగానే ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించింది.. సాయం చేస్తున్నారన్నారు. ఈ 21నెలల్లోనే నియోజకవర్గంలో మా వైపు నుంచి 360మందికి రూ.2.55కోట్ల రూపాయల సాయం అందిందన్నారు. ఆపద సమయంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రీరామ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

## భూముల కేటాయింపు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వాహించిన జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి 17:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పరిశ్రమలు పెద్ద ఎత్తున రావాలని అందుకు అనుగుణంగా భూములు కేటాయింపులు జరగాలనిజిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి మరియు పునరుత్పాదక ఇంధన వనరుల స్థాపన కోసం ఏపీఐఐసీ, నెడ్‌క్యాప్ సంస్థలకు కేటాయించిన భూముల పురోగతిపై జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశించిన గడువులోగా భూముల అప్పగింత ప్రక్రియను పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూసేకరణలో ఉన్న అడ్డంకులను తొలగించి, సరిహద్దుల గుర్తింపు (ఖీవీదీ) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఏపీఐఐసీ మరియు నెడ్‌క్యాప్ ప్రతినిధులు రెవెన్యూ విభాగంతో సమన్వయం చేసుకుంటూ, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను క్లియర్ చేయాలని స్పష్టం చేశారు.భూముల వినియోగంపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, పారిశ్రామిక పురోగతికి ఎటువంటి జాప్యం జరగకూడదని జెసి గారు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 19న శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉగాది వేడుకలు

-- పుష్ప పల్లకిలో అమ్మవారి కటాక్షం

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చ్ 17:** సిరులతల్లి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మార్చి 19వ తేదీన ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుష్ప పల్లకిలో అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. రాత్రి 8 నుండి 8.30 గంటల వరకు పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనం, కుంకుమార్చన, ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది.

# బ్యాంకర్లు లక్ష్యసాధనలో అలసత్వం ఉండరాదు

**- : నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్ అనంతపురము, మార్చి 17 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిస్థాయిలో ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం (డిసెంబర్ 2025 క్వార్టర్)లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానమంత్రి ముద్ర రుణాలకు సంబంధించి 2025-26లో 863.6 కోట్ల రుణాలను మంజూరు చేయాల్సి ఉండగా, 62.90 శాతం రుణాలను మంజూరు చేశారని, మిగిలిన రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రుణాల మంజూరులో ఎలాంటి పురోగతి లేని బ్యాంకర్లపై ఆర్బీఐకి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని, తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేట్ బ్యాంకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల మంజూరులో నిర్లక్ష్యం వహిస్తే వివిధ శాఖల్లో ఉన్న డిపాజిట్లు ఉపసంహరించాల్సి ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 2,431 మంది దరఖాస్తులు అందించగా, అందులో 1,116 దరఖాస్తుల మంజూరు కాగా, 851 మందికి 13.29 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరగగా, మరో 913 దరఖాస్తులు రిజెక్ట్ అవగా, 400 మందికి ఇంకా రుణాలు పంపిణీ చేయాల్సినవి బ్యాంకర్ల స్థాయిలో పెండింగ్ ఉన్నాయని, వెంటనే రుణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, ఎల్డీఎంలు కలిసి పెండింగ్ దరఖాస్తులకు రుణాల పంపిణీ కోసం దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఐదువేలకు పైగా జనాభా ఉన్న గ్రామాలకు సంబంధించి బ్యాంకులు లేని గ్రామాల్లో బ్యాంకులను ఏర్పాటు చేయాలని, ప్రతిపాదించిన గ్రామాల్లో అవకాశం ఉన్నచోట బ్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. పీఎం స్వానిధి పథకం కింద అధికారులు బ్యాంకులకు దరఖాస్తులను అందజేయడం జరగగా, బ్యాంకుల్లో పలు అర్జీలు పెండింగ్ ఉన్నాయని, అర్హత ఉన్న వాటికి రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.





- ఈ సమావేశంలో ఎల్.డి.ఎం నరేష్ రెడ్డి, ఆర్.బి.ఐ అధికారి రోహిత్ అగర్వాల్, నాబార్డు ఏజిఎం అనురాధ, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏడిసిసి బ్యాంక్ సీఈవో సురేఖ రాణి, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీనివాసరావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, రూడ్ సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఏ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఆయా బ్యాంకుల అధికారులు, ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో మహిళల అరెస్టులపై అనకాపల్లిలో నిరసన

**- టిటిడి చైర్మన్ పదవికి బి.ఆర్. నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి**

**- ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కూండ్రపు కృష్ణం నాయుడు డిమాండ్**

**అంకుశం న్యూస్ విశాఖపట్నం మార్చి 17:** తిరుపతిలో మహిళలపై నమోదైన కేసులు,అరెస్టులకు నిరసనగా అనకాపల్లిలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళలపై చర్యలు తీసుకోవడం అన్యాయమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, మరియు వైకాపా అనకాపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఈర్ల అనురాధ ఆధ్వర్యంలో అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కూండ్రపు కృష్ణం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూండ్రపు కృష్ణం నాయుడు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచే హక్కు ఉందని పేర్కొన్నారు. మహిళలు చేపట్టిన నిరసనలను అణచివేయడం, అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం, పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. వెంటనే ఈ చర్యలను ఉపసంహరించుకుని అరెస్టు చేసిన మహిళలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే టిడిపి వర్గాల ప్రేరేపణతో ఈ అరెస్టులు జరిగాయని ఆరోపిస్తూ, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.







ఈ నిరసన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా స్థాయిలో పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ నిరసనను విజయవంతం చేశారు.

# ఒంటిమిట్ట సంజీవరాయుడు -- భక్తులకు ఆశ్రయదైవం

**అంకుశం న్యూస్ కడప మార్చి 17:** ఒంటిమిట్టలోని శ్రీ ఆంజనేయస్వామివారు సంజీవరాయుడిగా భక్తులకు దర్శనమిస్తూ కరుణాకటాక్షాలు ప్రసాదిస్తున్నారు. విశిష్టమైన పురాణ ప్రాశస్త్యం కలిగిన ఈ క్షేత్రంలో సంజీవరాయుడిగా పేరొందిన స్వామివారు భక్తులకు ఆశ్రయదైవంగా వెలుగొందుతున్నారు. ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో సీతాదేవి, లక్ష్మణస్వాములు ఇరువైపులా ఉండగా కోదండం ధరించిన శ్రీరామచంద్రుడు దర్శనమిస్తారు. ఇది అరణ్యవాస కాలం నాటి దృశ్యాన్ని సూచిస్తుంది. అప్పటికి హనుమంతునికి శ్రీరాముని దర్శనం కలగలేదని పురాణాలు చెబుతున్నాయి. అందువల్లనే ఒంటిమిట్ట కోదండ -రామాలయంలో ఆంజనేయస్వామి విగ్రహం లేదని అంటారు. రామాలయం అంటే భూమికి దిగిన వైకుంఠమని, రాముని బంటునిగా తన ప్రభువుకు ఎదురుగా నిలబడి సేవ చేయాలనే సంకల్పంతో ఆంజనేయస్వామి ఉన్నారని పురాణ కథనాలు తెలియజేస్తున్నాయి. అందువల్లనే ఒంటిమిట్ట రామాలయానికి ఎదురుగా ఆంజనేయస్వామి సంజీవరాయుడిగా కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తున్నారు.





రామ--రావణ యుద్ధ సమయంలో వానరసైన్యం మరణించినప్పుడు, అలాగే లక్ష్మణుడు మూర్ఛపోయిన సందర్భంలో ఆంజనేయస్వామి హిమాలయ పర్వతాలను దాటి మహేంద్రగిరికి వెళ్లి నాలుగు రకాల సంజీవని మూలికలను తెచ్చినట్టు పురాణాల్లో వివరించబడింది. అందుకే ఇక్కడి స్వామివారిని సంజీవరాయుడు అని పిలుస్తారు. అదేవిధంగా చెరువు కట్టపై కూడా శ్రీ ఆంజనేయస్వామివారు కొలువై భక్తులను కాపాడుతున్నారని విశ్వసిస్తారు. నీటి ప్రాంతాల్లో గానీ, వరిపొలాల్లో గానీ ఈ మార్గంలో సంచరించే వారికి ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా స్వామివారు రక్షిస్తారని భక్తుల నమ్మకం. శారీరక, మానసిక వ్యాధులను తొలగిస్తూ సంజీవరాయుడు భక్తులకు కరుణాకటాక్షాలు ప్రసాదిస్తారని స్థానికులు విశ్వసిస్తున్నారు.

# శభాష్ ఎమ్మెల్యే పరిటాల సునీత

**- గతంలో భారీ వర్షాలకు తెగిన చెరువు.. మరమ్మతులు చేస్తామని అప్పట్లో హామీ**

**- 86లక్షలతో రెడ్డివారి కుంట చెరువు మరమ్మతులకు భూమి పూజ**

**- రైతన్న.. మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**





**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 17:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరోసారి ప్రజలకిచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డి వారి కుంట చెరువు 2024లో అక్టోబర్ 21న కురిసిన అతి భారీ వర్షాలకు తెగిపోయింది. అప్పట్లో భారీగా నష్టం వాటిల్లింది. జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే సునీత చెరువును పరిశీలించారు. చెరువుకు మరమ్మతులు చేయించి.. శాశ్వత పరిష్కారం చూపిస్తామని గ్రామస్థులకు, రైతులకు ఆ రోజు హామీ ఇచ్చారు. చెరువు మరమ్మతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని పలుసార్లు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో డీఎంఎఫ్ గ్రాంట్ 86లక్షలు మంజూరైంది. ఇందుకు సంబంధించిన పనులను మంగళవారం ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నెట్టెం వెంకటేష్, వేపకుంట సుధాకర్, కన్వీనర్ పోతలయ్య ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు, ఈఈ సురేంద్ర నాథ్ రెడ్డి, డిఈ దేవదాసు, ఏఈఈలు మురళి, రమేష్ తదితరలు పాల్గొన్నారు. పనులు ప్రారంభం అనంతరం చెరువును పరిశీలించి.. స్థానిక రైతులతో మాట్లాడారు. ఈపనులు వచ్చే ఆగష్టులోపు పూర్తి చేయాల్సి ఉందని.. వర్షాకాలం లోపు పూర్తి చేస్తే నీరు నిల్వ ఉండేందుకు అవకాశం ఉంటుందని సూచించాగా వచ్చే రెండు నెలల్లోనే మరమ్మతులు పూర్తి చేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ తెలియజేశారు. మరమ్మతు పనులకు ఎక్కడా ఆటంకాలు ఉండకూదని.. వేగంగా సాగేలా చూడాలని స్థానికులకు సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం చెరువు మరమ్మతు పనులు ప్రారంభం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

**పంచసూత్రాల గురించి ప్రతి రైతు తెలుసుకోవాలి**

పంచ సూత్రాల అమలుతోనే రాష్ట్రంలో వ్యవసాయానికి కొత్త ఊపిరి వస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆమె కనగానపల్లి మండల కేంద్రంలో పర్యటించారు. రైతులతో గ్రామంలో తిరుగుతూ వ్యవసాయానికి సంబంధించిన అవగాహన కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అలాగే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. స్థానికంగా ఉన్న ఎరువుల దుకాణాన్ని కూడా ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తున్నారన్నారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. ముఖ్యంగా రైతులంతా ఒకే రకం పంటలు వేసుకోవద్దని సూచించారు. ఒక్కోసారి ధరలు ఎక్కువగా ఉన్నాయని అంతా ఒకే పంట వేసుకుంటే చివరకు ధరలు తగ్గిపోతాయన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. అలాగే నీరు ఎంత మేర ఉంది..పంటలకు సరిపోతుందా లేదా అన్నది కూడా చూసుకోవాలన్నారు. అలాగే పంటలకు చీడపీడలు వస్తే.. అధికారుల సలహాలు లేకుండా పురుగుల మందులు వాడి నష్టపోవద్దన్నారు. అధికారులు, సిబ్బంది కూడా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో పాటు మార్కెట్‌లో అధిక ధరలు లభించే పంటలు సాగు చేసేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మూడు విడతల్లో జమ చేశారన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపట్టారని వివరించారు...

## గ్యాస్ ధరలకు 'మంట'.. సామాన్యుడికి 'చింత'!



**రాప్తాడు అంకుశం న్యూస్ మార్చ్ 17 :** వంట గ్యాస్ ధరలు, సిలిండర్ల తాత్కాలిక కొరత, నిత్యావసర వస్తువుల ధరలు, పెరుగుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ సిపిఐ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద ఆధ్వర్యంలో రాప్తాడు మండల కేంద్రంలో వినూత్న నిరసన చేపట్టారు. మహిళలు రోడ్డుపైనే గ్యాస్ పొయ్యి వెలిగించి వంట చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ "నరేంద్ర మోడీ డౌన్ డౌన్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి శారద మాట్లాడుతూ.. ఒకవైపు ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, మరోవైపు గ్యాస్ డీలర్లు సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. జిల్లా అధికారులు గ్యాస్ సక్రమంగా సరఫరా చేస్తున్నామని గొప్పగా ప్రకటనలు ఇవ్వడమే తప్ప, క్షేత్రస్థాయిలో ఏమాత్రం అమలు కావడం లేదని నిలదీశారు. గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, సామాన్య మహిళలు వంట గదిలోకి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించి, బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టాలని, లేనిపక్షంలో మహిళల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్ష కార్యదర్శులు తులశమ్మ, శేషమ్మ, కార్యకర్తలు మరియు స్థానిక నాయకురాళ్లు విశ్రాంతి, రమీజ, రేష్మ, సుజాత, రామాంజనమ్మ, చిట్టెమ్మ, మాధవి, ప్రశాంతి, భాగ్యమ్మ, కుళ్లాయమ్మ, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు..

## సర్వసభ్య సమావేశానికి పలువురు మండలాఅధికారుల గైర్హాజరు..

**-అధికారులకు ప్రజాసమస్యలు పట్టవా**

**-ప్రశ్నించిన సర్పంచులు, ఎంపీటీసీలు**



**రాప్తాడు అంకుశం న్యూస్ మార్చి 17:** రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ బి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జరిగిన సాధారణ సర్వ సభ్యసమావేశానికి పలువురు మండలాధికారులు గైహాజరయ్యారు. ముఖ్యఅతిథిగా జడ్పిటిసి పసుపుల హేమావతి హాజరయ్యారు. మూణ్ణెల్ల క్రితం జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని, చేపట్టాల్సిన పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యల గురించి సభ్యులకు వివరించాల్సిన అధికారులు సమావేశానికి రాకపోవడంపై సర్పంచులు, ఎంపీటీసీలు ప్రశ్నించారు. సర్పంచులకు చివరి సాధారణ సమావేశం అయినందున పంచాయతీల్లో సమస్యలపై నెలకొన్న సమస్యలపై ఎవరిని అడగాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మిని అడిగారు. అదే విధంగా గ్రామాల్లో గ్రామసభలు జరిగితే సంబంధిత అధికారులు స్థానిక సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా సభలు పూర్తి చేసి సంతకాల కోసం రిజిస్టర్లను పంపించడం ఎంతవరకు సమంజసమన్నారు. సర్వసభ సమావేశానికి రెవెన్యూ, జల వనరులు, విద్యుత్ శాఖ, ఐసిడిఎస్, ఫారెస్ట్, ఏపీఎస్ఆర్టీసీ, సాంఘిక సంక్షేమ అధికారులు హాజరు కాకపోవడంపై అధికారులకు సమావేశాలు అంటే బాధ్యత లేదని చర్చించుకోవడం జరిగింది. సమావేశంలో పశు సంవర్ధక, వైద్యం, విద్య, వ్యవసాయం, వెలుగు, ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకం అధికారులు తమ ప్రగతిని చే పట్టబోయే పనుల గురించి వివరించారు, కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ సైనిక కుటుంబంలో విషాదం

**- ముష్టూరు గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సత్య కుమార్ యాదవ్**





**అంకుశం న్యూస్ ధర్మవరం , మార్చి 17:** ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలం, ముష్టూరు గ్రామానికి చెందిన మాజీ సైనికుడు దాసరి నరసింహులు గారి కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. నరసింహులు గారి కుమారుడు దాసరి రఘువంశి ఫిబ్రవరి 28న బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనపై సానుభూతి వ్యక్తం చేస్తూ, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ సత్య కుమార్ యాదవ్, మంగళవారం ముష్టూరు గ్రామంలోని బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు కలిగించాలని వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దేశానికి సేవ చేసిన మాజీ సైనిక కుటుంబంలో ఇలాంటి విషాదం చోటుచేసుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. దాసరి రఘువంశి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ధర్మవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయండి.

**- మంత్రి సత్య కుమార్ కు వినతి పత్రం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ**



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 17:** ధర్మవరం పోతుకుంట రోడ్డులో నిర్మించిన ఆసుపత్రి భవనంలో బ్లడ్ బ్యాంక్ ను ఏర్పాటు చేయవలసినదిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు డాక్టర్ నరసింహులు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సోనియా, పుల్లయ్య, సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వం తరఫున దాదాపు కోటి రూపాయలతో పాటు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి నుండి 67 లక్షల రూపాయలు విలువ చేసే యంత్ర సామాగ్రిని సరఫరా చేయడం పట్ల మంత్రికి ప్రభుత్వ ఆసుపత్రి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా పోతుకుంట రోడ్డు లోని నిర్మించిన ఆసుపత్రి భవనమును సంపూర్ణముగా పూర్తి చేసి, అందులో 50 పడకల స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన మాత శిశు ఆసుపత్రిని ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. తదుపరి మంత్రి ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ త్వరలోనే మీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.